Bandi Sanjay Kumar, M.P
President

Bharatiya Janata Party
Telangana

20-01-2022

# గ్రూప్ 1, గ్రూప్ 2 సర్వీస్ ఉద్యోగాల నోటిఫికేషన్ వెంటనే జారీ చేయాలి

# బండి సంజయ్ డిమాండ్

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ వెంటనే గ్రూప్-1, గ్రూప్-2, గ్రూప్-3, గ్రూప్-4 ఖాళీల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేయాలని బిజెపి తెలంగాణ శాఖ తరపున డిమాండ్ చేస్తున్నాం. ఇప్పటికే ఉద్యోగాల నోటిఫికేషన్ కోసం బిజెపి తెలంగాణ శాఖ, దాని అనుబంధ బిజెవైఎం శాంతియుతంగా అనేక ఉద్యమాలు చేపట్టింది.

రాష్ట్రంలో 1600 గ్రూప్-1 పోస్టులు ఖాళీగా ఉన్నట్లు అధికార వర్గాల ద్వారా తెలుస్తోంది. గత పది సంవత్సరాలుగా గ్రూప్-1 నోటిఫికేషన్‌లు జారీ చేయలేదు. రాష్ట్ర చరిత్రలో పది సంవత్సరాల పాటు నోటిఫికేషన్ జారీ చేయకుండా, ఈ పోస్టులను భర్తీ చేయకుండా ఉన్న దాఖలాలు ఒక్కటంటే ఒక్కటి కూడా లేదు. గత పది సంవత్సరాలుగా గ్రూప్-1 నోటిఫికేష్లు భర్తీ చేయకపోవడంతో ఐఏఎస్ ఆఫీసర్ పోస్టులకు తీవ్ర కొరత ఏర్పడింది. ఒక్కొక్క ఐఏఎస్ ఆఫీసర్ మూడు నాలుగు పోస్టులకు ఇన్‌చార్జ్‌గా పరిపాలన కొనసాగిస్తున్నారు. దీనివల్ల పరిపాలనపై తీవ్ర ప్రభావం పడుతోంది.

రాష్ట్రంలో నాలుగు వేల గ్రూప్-2 సర్వీస్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. కొత్త జిల్లాలు, కొత్త మండలాలు ఏర్పడడంతో ఎక్కువ గ్రూప్-2 పోస్టులే ఖాళీగా ఉన్నాయి. 14 శాఖల్లో గ్రూప్-2 పోస్టులు ఖాళీగా ఉండడంతో పరిపాలన నత్తనడకన నడుస్తోంది.

☎ Off : 040-24653535, 24653311, Fax : 040-24653929, E-mail : bjptgonline@gmail.com
Off : Dr. Shyamprasad Mukkherjee Bhavan, Opp. Exhibition Grounds, Nampally, Hyderabad - 500 001.
M.P Off : # 2-10-1525, Jyothinagar, Karimnagar - 505 001, E-mail : bandisanjayindian@gmail.com

గ్రూప్-3 సర్వీసుల్లో రెండు వేల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ముఖ్యంగా పరిపాలనకు గుండెకాయ అయిన సెక్రటేరియట్, ప్రభుత్వ డైరెక్టరేట్స్, ఇతర శాఖల్లో ఈ పోస్టులు ఖాళీలు ఉన్నాయి. పరిపాలనకు గుండెకాయ అయిన సెక్రటేరియట్‌లో, ప్రభుత్వ డైరెక్టరేట్స్‌లో ఉద్యోగ ఖాళీలు భర్తీ చేయకపోవడంతో పరిపాలనకు తీవ్ర ఆటంకాలు కలుగుతూ పేదలకు అందాల్సిన సంక్షేమ కార్యక్రమాలు అందకుండా పోతున్నాయి.

రాష్ట్రంలో గ్రూప్-4 సర్వీసు కింద 40 వేల జూనియర్ అసిస్టెంట్, కంప్యూటర్ ఆపరేటర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. గ్రూప్-4 పోస్టులు ప్రభుత్వ కార్యకలాపాలకు ఎంతో కీలకమైనది. ప్రతి ఫైలు జూనియర్ అసిస్టెంట్ రూపొందిస్తారు. అంత కీలకమైన జూనియర్ అసిస్టెంట్ పోస్టులు ఖాళీగా ఉండడంతో పరిపాలన కుంటుపడుతోంది. జిల్లా, డివిజన్, మండల స్థాయి ఆఫీసుల్లో గత 25 సంవత్సరాలుగా జూనియర్ అసిస్టెంట్ పోస్టులను భర్తీ చేయడం లేదు. కేవలం సచివాలయంలోని క్లరికల్ పోస్టులను మాత్రమే భర్తీ చేస్తున్నారు. జిల్లా ఆఫీస్ పోస్టులు, తాలూకా ఆఫీస్ పోస్టులు భర్తీ చేయకపోవడం వల్ల పరిపాలన నిర్ణయాల్లో తీవ్ర జాప్యం జరుగుతోంది.

రాష్ట్రంలోని టిఆర్ఎస్ ప్రభుత్వం వెంటనే గ్రూప్-1, గ్రూప్-2, గ్రూప్-3, గ్రూప్-4 పోస్టులను వెంటనే భర్తీకి చర్యలు చేపట్టాలని, లేనిపక్షంలో బిజెపి, బిజెపి అనుబంధ బిజెవైఎం, ఇతర సంఘాలతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతాయని ఈ సందర్భంగా హెచ్చరిస్తున్నాం. రానున్న బడ్జెట్ సమావేశాల లోపు రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేయని పక్షంలో తెలంగాణలోని యువతీ యువకులతో కలిసి పెద్ద ఎత్తున హైదరాబాద్‌లో, రాష్ట్రవ్యాప్తంగా శాంతియుతంగా గాంధేయ పద్ధతిలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని, దీనికి పూర్తి బాధ్యత రాష్ట్రంలోని టిఆర్ఎస్ ప్రభుత్వమే వహించాల్సి ఉంటుందని హెచ్చరిస్తున్నాం.

**బండి సంజయ్ కుమార్**

ఎంపి, కరీంనగర్

అధ్యక్షులు, బిజెపి తెలంగాణ రాష్ట్ర శాఖ